# సంగమం




కోట రాధాకృష్ణమూర్తి

ఆకాశం కాటుక కొండలా ఉంది.

మూడు నాలుగైదు రోజుల క్రితం ప్రారంభమైన ముసురు ఇంకా తగ్గుముఖం పట్టలేదు. ఆ రాత్రి కురిసిన వాన ఊరు ఊరంతటినీ జలమయం చేసింది. నిప్పుకు గాలి తోడైనట్టు, వర్షానికి ఈదరగాలి తోడై చెట్ల ఆకుల్ని పూర్తిగా రాల్చింది. కారెనుబోతుల్లాంటి మేఘాలు పూనకం వొచ్చినట్టు ఆకాశంలో అటూ, ఇటూ పచార్లు చేస్తున్నయ్ మధ్య మధ్య కండ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు, చెవులమ్రబ్బెలు చేస్తూ ఉరుములు ...

ఓ పిల్ల గోరి మీద చతికిలబడి తలెత్తి ఆకాశంకేసి చూశాడు కోటయ్య

ఉత్తర దిక్కున నల్లని మదపుటేనుగు లాంటి మేఘం వొకటి ఉద్ధృతంగా లేచి నాలుగు చినుకులు జల జల రాల్చి దడబుడలు చేస్తూ దక్షిణాభి ముఖంగా తరలి వెళ్ళింది. బ్రహ్మాండమైన ఓ మెరుపు ఆకాశాన్ని రెండుగా చీల్చింది ఈదరగాలి శరీరాల్లో మాదులు గుచ్చుతోంది.

"తగ్గదియ్యి ఈ ముసురు వొదిలే దెన్నడో" అని మనస్సులో అనుకొని జేబులోంచి చుట్టముక్కను బయటికి లాగి కొస కసుక్కున కొరికి కాండ్రించి ఉమ్మి, అగ్గిపుల్ల గీచాడు కోటయ్య. గాల్లో తేమకు నెమ్మెక్కి కాబోలు ఎంత గీచినా పుల్ల మండ లేదు. విసుక్కుంటూ మరో రెండు పుల్లలు గీచాడు. అవీ మొండికెత్తినై. కోపంతో అగ్గిపెట్టెను దూరంగా విసిరికొట్టి "సుబ్బయ్యా!" అంటూ కేక వేశాడు కోటయ్య.

"ఏందయ్యా!" అంటూ గుడిశెలోంచి బయటకు వొచ్చాడు యానాది సుబ్బడు.

"వెధవపుల్లలు మండి చావడంలేదయ్యా. కొంచెం నిప్పు తెచ్చిపెట్టు చుట్టముక్కం టించుకోవాలి. చలి ఎముకలు కొరికేస్తున్నది" అన్నాడు కోటయ్య.

మండుతున్న పొయ్యిలోంచి కొరివికట్టె నొకదాన్ని చేతో పట్టుకొని వొచ్చాడు సుబ్బయ్య.

సన్నగా రాజుతున్న కొరివితో చుట్ట ముట్టించుకొని, రెండు దమ్ములు ఘాటుగా లాగి "వాహనాలేమైనా వస్తున్నయ్యో చూడు సుబ్బయ్యా" అన్నాడు కోటయ్య నవ్వుతూ.

నాలుగు దిక్కులూ కలయచూసి లేదన్నట్టు చెయ్యి విదిలించి "ఐనా ఈ వానలో, మబ్బులో ఎవరొస్తారులే కోటయ్య మామా" అని గుడిశెలోకి వెళ్ళిపోయాడు సుబ్బయ్య.

కాలుతున్న చుట్ట మసి వేలితో చితారంగా విదిలించి, కళ్ళజోడు అద్దాల్ని పంచె కొంగుతో తుడిచి, చొక్కా జేబులోంచి ఓ పాత ఉత్తరాన్ని బయటకు లాగి మనస్సు లోనే చదవడం మొదలు పెట్టాడు కోటయ్య. ఉత్తరం బాగా మాసి నలిగి అక్కడక్కడా చిరుగులు కూడా పట్టింది. రెండేళ్ళ క్రితం తన కొడుకు వ్రాసిన జాబది.

నాన్నా!

ఇక్కడందరూ క్షేమం, మీరు క్షేమంగా ఉన్నారని తలుస్తాను. "విజ్జి" వొచ్చీరాని మాటల్తో "తాత, తాత" అంటున్నాడు.

ఇప్పుడు ముఖ్యంగా మీకు వ్రాయడమేమి టంటే, మీ రెక్కల కష్టంవల్ల నేను ప్రయోజకుణ్ణయ్యాను. ఇటీవల నాకు ప్రమోషనొచ్చింది. ఇప్పుడు నేను ఆఫీసర్ని య్యాను. ఇంకా మీకు శ్రమ ఎందుకు చెప్పండి. ఎన్నాళ్ళిలా కష్టపడతారు? కాబట్టి ఆ ఉద్యోగానికి వెంటనే రాజీనామా ఇచ్చి

వెంటనే ఇక్కడికి రండి. అంతా కలిసి వుందాము. మీ కోడలి అభిప్రాయం కూడా అదే.

మిమ్మల్ని చూడాలని వుంది కానీ పనుల వొత్తిడివల్ల రాలేకపోతున్నాను. వీలైనంత త్వరలో మీరే వొస్తే సంతోషిస్తాను.''

ఉత్తరాన్ని పూర్తిగా చదివి దీర్ఘంగా ఓ నిట్టూర్పు వొదిలి, కాగితం మడిచి జేబులో పెట్టుకొని ఏదో ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్నాడు కోటయ్య. గాలికి బాగా రాజుతున్న చుట్టముక్క రెండు వేళ్ళను చురుక్కుమని పించింది. ఉలిక్కిపడి మళ్ళా మనలోకంలోకి వొచ్చి, ఆఖరు దమ్ము గట్టిగా లాగి ముక్కను దూరంగా విసిరికొట్టి, గోరీ గోడకు శరీరాన్ని జేరవేశాడు కోటయ్య. సినిమా తెరమీద బొమ్మలకుమల్లే ఉత్తరంలో అక్షరాలు తన కళ్ళ ముందు కదలాడటం ప్రారంభించినై. అవును తన కొడుకు వ్రాసింది నిజమే. పసితనంలోనే తల్లిని పోగొట్టుకొన్న రాముణ్ణి ఎంతో అల్లారుముద్దుగా పెంచాడు తను. కంచంలో అన్నం కలిపి సయ్యంగా తన చేత్తో గోరుముద్దలు తినిపించాడు. రాత్రిళ్ళు తన పక్కలో పడుకోబెట్టుకొని, వెన్నెల్లో చందమామనూ, నక్షత్రాల్నీ చూపిస్తూ ఎన్ని కథలు చెప్పాడు తన కొడుక్కి? తన కడుపు కట్టుకొని కొడుకును అపురూపంగా సాకాడు. తన సంతానానికి తన గతి పట్టకూడదని స్తోమత లేకున్నా ఎలాగో తంటాలుపడి బి.యే. దాకా ఇంగ్లీషు చదువు చెప్పించాడు తన కొడుక్కి. కాలక్రమాన రాముడు రామారావయ్యాడు. తెలివైనవాడు కావటం వల్ల గవర్నమెంటు ఉద్యోగం సంపాదించుకొని ఇప్పుడు జిల్లా అధికారై నెలకు రెండు వేలు సంపాదిస్తున్నాడు. అంతా బాగానేవుంది కానీ ఈ ఉద్యోగం మానేసి తన దగ్గరకు వచ్చెయ్యమంటాడు కొడుకు ససేమిరా అంటున్నాడు తను. అక్కడే తనకూ వాడికీ పేచీ. ప్చ్. ఏమిటో ఈ కాలపు పిల్లల తీరే అంత.

''కోటయ్యా.''

''ఆ! ఆ!''

''గిరాకీ తగిలింది లేచి రావయ్యా'' అంటూ కేక వేశాడు సుబ్బయ్య.

చిట్టా పుస్తకాన్ని చంకలో పెట్టుకొని సుబ్బయ్య ననుసరించాడు కోటయ్య. సన్నగా పడుతున్న జల్లులో పాడెను మోసుకొచ్చి,దించి ఏడుపు ముఖాలతో నిలబడ్డారు నలుగురు మనుష్యులు. శవంకేసి రెండు క్షణాలు రెప్పార్పకుండా చూశాడు. పాపం! ఎవడో అభాగ్యుడు. పాతికేళ్ళకే పండంటి జీవితాన్ని పరిసమాప్తి చేసుకున్నాడు. ఇక అక్కడ నిలవడానికి మనస్కరించక వచ్చినవాడి వివరాలు చిట్టాకెక్కించి, భారంగా అడుగులు వేస్తూ వెళ్ళి సుబ్బయ్య గుడిసె ముందు నులకకుక్కికి శరీరాన్ని జేరవేశాడు కోటయ్య. చల్లగాలి వీస్తున్నది. శ్మశానంలో చెల్లాచెదురుగా పడివున్న మరమరాల కోసం కాట్లాడుకుంటున్న కాకుల గోల, ఎదురుగా గంగరావిచెట్టు కొమ్మమీద తీతువుపిట్ట కూతా తప్ప మరే విధమైన అలికిడి లేదు. చల్లగాలికి మాగన్నుగా నిద్ర పట్టింది కోటయ్యకు. ఆ కలత నిద్దర్లో తెరలు తెరలుగా గత జీవిత స్మృతులు కళ్ళల్లో కదలాడినై. ముఖ్యంగా కొడుకును చూడటానికి తను వెళ్ళటమూ, ఆ రాత్రి భోజనాల సమయంలో, తనకూ కొడుక్కీ జరిగిన వాగ్యుద్ధమూ...

''మీ పేరు.''

''చిత్రగుప్తుడు.''

అయోమయంగా తనకేసి చూస్తూ బుర్ర గోక్కుంటూ నిలబడ్డాడు జవాను.

''అవునయ్యా! నా పేరు చిత్రగుప్తుడు. నన్నందరూ ఆ పేరుతోనే పిలుస్తారు వెళ్ళి. మీ అయ్యగారితో చిత్రగుప్తులవారొచ్చారని చెప్పు. వెంటనే అర్థం చేసుకుంటారు'' అన్నాడు తను నవ్వుతూ.

''అయ్యగారు ఆఫీసర్లతో మాట్లాడుతున్నారు కూర్చోండి. ఐదు నిముషాల్లో పిలుస్తాను'' అంటూ ఓ బల్ల చూపించి వెళ్ళిపోయాడు జవాను.

విశాలమైన హాలు. పైన పంకాలు తిరుగుతున్నాయి. నలుగురు గుమాస్తాలు కుర్చీల్లో కూర్చొని కాగితాల్లో నతమతమవుతున్నారు. బహుశా ఏమీ తోచడంలేదు కాబోలు ఓ పంగనామాల సెక్షను హెడ్డు ఓ గుమాస్తాను దబాయిస్తున్నాడు. పద్దెనిమిది సంవత్సరాల అమ్మాయి టైపు మిషన్ని థణ థణ లాడిస్తున్నది.

కొడుకు దర్జాకూ, గౌరవ ప్రతిష్ఠలకూ పొంగిపోతూ నాలుగైదు నిముషాలు అలాగే కూర్చున్నాడు తను.

''నాన్నా! ఎప్పుడొచ్చారు బాగున్నారా?'' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు రామారావు వొచ్చి.

''తెల్లారకట్ల మెయిల్లో వచ్చాను. నీ ఇంటి అడ్రసు కాగితం ఎక్కడో పోగొట్టుకున్నాను. ఎవరో పుణ్యాత్ముడు ఆఫీసు అడ్రసు చెప్పాడు. కోడలు కులాసాగా వుందా? విజ్జీ బాగున్నాడా'' అంటూ కుశల ప్రశ్నలడిగాడు తను ఆప్యాయంగా.

ఈ లోగా కారు స్టార్టు చేశాడు డ్రైవరు. పదినిముషాల్లో అందరూ ఇల్లు చేరుకున్నారు.

ఆ మధ్యాహ్నం భోజనాల సమయంలో ''నాన్నా! మీరు మరోలా అనుకోకుంటే ఓ మాట చెప్పాలని వుంది'' అన్నాడు రామారావు తన కళ్ళల్లోకి చూస్తూ.

కొడుకు ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూశాడు తను.

''నాన్నా! మీరు చేస్తున్న ఉద్యోగం మా నెయ్యాలి ఆఫీసులో ఇప్పటికే అందరికీ తెలిసిపోయింది. ''చిత్రగుప్తుడి కొడుకు'' అంటూ నాకు పేరు కూడా పెట్టారు. ఫలానా ఆఫీసరు తండ్రి శ్మశానంలో శవాల లెక్కలు వ్రాస్తున్నాడంటే అదెంత తలవంపుల విషయమో ఆలోచించండి'' అన్నాడు రామారావు.

''అవునుమామయ్యా.దయచేసి ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి వెంటనే ఇక్కడికొచ్చేయండి. అంతా కలిసి వుందాము'' అంటూ కొడుక్కి వంతపాడింది కోడలు.

''ఎబ్బే లాభంలేదురా, పుట్టినప్పుడే పీనుగుల మీద పడి బ్రతకమని నా నొసట రాశాడు భగవంతుడు నా బ్రతుకంతా శ్మశానంలో నిలమారి పోవాల్సిందే. నా ఉద్యోగం వల్ల నీ గౌరవ ప్రతిష్ఠలకు లోటొస్తున్నదని అంటున్నావు. కానీ నీ వల్ల నా హోదా పెరిగింది. ఫలానా ఆఫీసరు కోటయ్య కొడుకు'అని అందరూ అంటున్నారు మన ఊళ్లో'' అంటూ కొడుక్కి జవాబు చెప్పాడు తను. తర్వాత కొడుక్కీ తనకూ చిన్న వాగ్యుద్ధం జరిగింది. ఆ సాయంత్రం ఊరికి తిరుగు ప్రయాణ మవుతున్నప్పుడు కొడుకూ, కోడలూ ముఖాలు చిన్నబుచ్చుకున్నారు బాధతో బిక్కెక్కి ఊరు చేరుకున్నాడు తను. అంతే! ఆ నాటి నుంచీ ఇద్దరిమధ్యా ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు. రాకపోకలసలే లేవు.

''కోటయ్యా!''

''.........''

''నీ ఇల్లు బంగారంగానూ. పట పగ్గ


నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖలాడ్జి నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

**డా॥ డి. మార్కండేయులు**

ఆయుర్వేద భిషక్,
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కురోడ్డు, గుడివాడ-521301,
ఫోన్స్ : 522 & 540

సంపాదనకు - ఆర్థిక పుష్టికి
200 సంపాదనా మార్గాలు
అంబడిపూడి పుస్తకాలు
స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వెల 10/- రూ

తక్కువ పెట్టుబడితో భారీ పెట్టుబడితో కుటీర పరిశ్రమలు, పళ్ళపొడి, సబ్బులు, యింకులు, కొవ్వువత్తులు లాంటివి తయారు చేయడం, ముడి సరుకు దొరికే చోట్లు యితర వివరాలు!...

గృహవైద్యం వెల 10/- రూ

1001 జబ్బులు - వాడే మందులు కషాయాలు, సచిత్రవివరణ. ఇంగ్లీషు మందులు, మాత్రలు, మేగ్నెట్ చికిత్స, బ్యాటరీ చికిత్స. అత్యవసరాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు - డాక్టరు అందుబాటులో లేనివారు, కుటుంబీకులు విధిగా వుంచుకోవలసిన పుస్తకం 20/- రూ ముందుగా పంపాలి వి.పి.పి. పద్ధతి లేదు

జలజ ప్రచురణలు - విజయవాడ-3

# సంగమం

కలవరిస్తున్నావేమిటయ్యా. ఈ వాన వొదిలేట్టు లేదయ్యా చీకట్లు కమ్ముకొస్తున్నయ్. ఏదో ముసించిందయ్యా ఈ ఊరికి. వెళ్ళు. పెందరాళే నాలుగు మెతుకులు తిని రావయ్యా'' అంటూ కోటయ్యను తట్టి లేపాడు సుబ్బయ్య

బద్ధకంగా ఆవులించి, చిట్టా పుస్తకాన్ని చంకలో పెట్టుకొని ఆకాశం కేసి చూసి ''మళ్ళీ ఏదో ముంచుకొచ్చేట్లుంది'' అని మనస్సులో అనుకొని మెల్లగా అడుగులు వేస్తూ బయల్దేరాడు కోటయ్య.

కాల ప్రవాహంలో ఇరవై నాలుగు గంటలు కొట్టుకొని వెళ్ళిపోయినై.

చిట్టా పుస్తకాన్ని చంకలో పెట్టుకొని కోటయ్య డ్యూటీకి బయల్దేరి వెళ్తున్నప్పుడు దారిలో ఓ ఉత్తరం చేతికందించాడు పోస్టు జవాను. ఆత్రంగా కవరు చించి కాగితాన్ని బయటకులాగి మడతలు విప్పాడు కోటయ్య.

''నాన్నా !

క్షేమం. నా తప్పిదాన్ని మన్నించండి. అనవసరంగా ఇన్నాళ్ళూ మీ మనస్సు నొప్పించాను. మీరెంత కర్తవ్యపరాయణులో ఇప్పుడర్థం చేసుకున్నాను. ఇప్పుడు ముఖ్యంగా మీకు వ్రాయడమేమిటంటే కొన్ని కారణాల వల్ల ప్రభుత్వం నన్ను బలవంతంగా రిటైరు చేసింది. రేపుదయం బయలుదేరి అందరం మన ఊరు వస్తున్నాము. ఇక మీ దగ్గరే వుంటాము. మిమ్మల్నొదిలి వొక్క క్షణం గూడా వుండను.''

ఉత్తరం మరో పర్యాయం చదువుకున్నాడు కోటయ్య. కళ్ళవెంట ఆనంద భాష్పాలు జలజలా రాలినై. అవును. తన రాముడు ఇక తన్నొదిలి ఎక్కడికీ వెళ్ళడు. వెళ్ళలేడు. ఎప్పుడూ తన దగ్గరే వుంటాడు... అని మనస్సులో అనుకుంటూ ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ శ్మశానం చేరుకున్నాడు. దారిలో ఇద్దరు స్నేహితులు ఎదురైతే కొడుకు వ్రాసిన ఉత్తరం వాళ్ళకు చూపించాడు. తండ్రీ కొడుకులు ఏకమౌతున్నందుకు వాళ్ళూ సంతోషపడ్డారు.

''ఏందయ్యా! అంత సంబరం. పట్టపగ్గాలేకుండా వున్నావు. కొంచెం తమాయించుకో'' అన్నాడు సుబ్బయ్య నవ్వుతూ కోటయ్య వాలకం గమనించి.

## రివర్స్ గేర్

నాయకులు అధికారం బస్సులో
పరిగెడుతుంటే
సామాన్యులు చెట్లలా, పుట్లలా
వెనుకబడి పోతారు
ఎన్నికల గేటు వద్ద—
బస్సును రివర్స్ గేర్ పట్టిస్తే
సామాన్యులు అసామాన్యుల్లా
ముందుకు పరిగెడతారు,

— రమణ శ్రీ

''అవును సుబ్బయ్యా! రాముడు రేపొస్తున్నాడట. ఇక నా దగ్గరే వుంటాడట. నన్నొదిలి ఎక్కడికీ వెళ్ళడట ఉత్తరమొచ్చింది ఇదిగో చూడు'' అంటూ సుబ్బయ్యకు కొడుకు వ్రాసిన జాబు చూపించాడు కోటయ్య.

''మంచిదయ్యా! మళ్ళీ ఇన్నాళ్ళకి తండ్రీ కొడుకులు వొకటౌతున్నారు. రగిలే నిప్పు ఎక్కడికి పోతుందయ్యా నీ పిచ్చిగానీ రేపు సాయంత్రం మనింటికొచ్చి బాబుగార్ని చూస్తాలేవయ్యా'' అని గొయ్యి తవ్వకం పూర్తి చేసి పారనూ, గునపాన్నీ చేతో పట్టుకొని వెళ్ళిపోయాడు సుబ్బయ్య.

ఆ సాయంత్రమే ఇంట్లో సామానులూ అన్నీ సర్ది, ఇల్లంతా శుభ్రంగా వుంచాడు కోటయ్య. మార్కెట్టుకు వెళ్ళి కొడుకు కిష్టమైన కూరలు పట్టుకొచ్చాడు. రాత్రి చీకటో నులక మంచంలో పడుకొని, ఆకాశాన్ని నక్షత్రాల్నీ చూస్తూ అలాగే నిద్రలోకి జారుకున్నాడు.

భళ్ళున తెల్లవారింది- బాదంచెట్టు మీద కాకులు గోల చేస్తున్నయ్. గోవింద నామాలు వల్లిస్తూ నిద్ర లేచాడు కోటయ్య. ఇంటి తలుపు తీసి స్నానానికి పొయ్యి వెలిగించే ప్రయత్నాలు ప్రారంభించాడు.

''కోటయ్యా!'' అంటూ వాకిట్లో ఎవరో కేక వేశారు.

''ఆ! ఆ! వస్తున్నా'' అంటూ స్నానాల గదిలోంచి బయటకు వచ్చి తలుపు తీశాడు కోటయ్య.

వీధి గుమ్మంముందు పోలీసు జీపు ఆగి వుంది. అందులో వొక ఇన్‌స్పెక్టరు

కూర్చొని వున్నాడు. ఇరుగు పొరుగు వాళ్ళు జీపు చుట్టూ మూగి గుసగుస లాడుతున్నారు. ముందుకు తోసుకవచ్చే జనాన్ని ఓ కానిస్టేబులు వెనక్కి నెడుతున్నాడు.

"దండాలు బాబూ! ఇలా దయచేశారేంటయ్యా?" ఇనస్పెక్టర్ని అడిగాడు కోటయ్య చేతులు కట్టుకొని.

చేతులో పేపర్ని ముఖానికి చాటు చేసుకొని చెప్పమన్నట్టుగా కానిస్టేబులు కేసి చూసి సైగ జేశాడు ఇనస్పెక్టరు.

"కోటయ్యా, ఊరి పొలిమేర దగ్గర నీ కొడుకూ, కోడలూ వస్తున్న కారును లారీ గుద్దుకొంది. కొన ఊపిరితో కొట్టుకుంటున్నాడు-కోడలికి గూడా బలంగా గాయాలు తగిలాయి గానీ ప్రమాదం లేదు. పిల్లవాడు మాత్రం చెక్కు చెదరలేదు. వాళ్ళ మనిషి ఎవరో గుర్తుపట్టి నీ అడ్రసు చెబితే వచ్చాం. హాస్పిటల్‌కు వెళ్దాం పద" చెప్పాడు కానిస్టేబులు హీనస్వరంతో.

కాళ్ళ క్రింద భూమి కంపించింది కోటయ్యకు. వెర్రిచూపులు చూస్తూ అలాగే నిలబడిపోయాడు నోటమాట రాక.

ఇద్దరు కానిస్టేబుళ్ళు జబ్బల క్రింద చేతులువేసి కోటయ్యను జీపెక్కించారు. మరో ఐదునిముషాల్లో హాస్పిటల్ చేరుకుంది జీపు. డాక్టర్లు అప్పటికే రామారావు గాయాలకు కట్లుకట్టి స్పృహ తెప్పించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఓ మంచం మీద రామారావు భార్య గాయాలతో మూలుగుతూ పడివుంది. ఇద్దరు డాక్టర్లు ఆమెకు చికిత్స చేస్తున్నారు. పసివాడు మాత్రం తనకేమీ పట్టనట్టు ఓ మూల ఆడుకుంటున్నాడు.

"రాముడూ! రాముడూ! నేను మీనాన్నను ఒక్కసారి కళ్ళు తెరిచి చూడు నాయనా" అంటూ కొడుకు గుండెలమీద తలానించి కన్నీరు మున్నీరైనాడు కోటయ్య.

అతి కష్టంమీద కళ్ళు తెరిచి "ఇక నీ దగ్గరే వుంటాము నా...న్నా. ఇన్నాదిలి ఎ...క్క...డికీ వెళ్ళను" అని ఇంకా ఏదో చెప్పబోయి తల వాల్చేశాడు రామారావు.

కోటయ్య గుండెల్లో వెయ్యి గుడ్లగూబలు కూసినై. కన్నకొడుకు తన కళ్ళముందే వెళ్ళిపోతున్నాడు.

ఆ సాయంత్రం ఆరింటికి దర్యాప్తు, ఇతర అధికార లాంఛనాలూ పూర్తయ్యాక శవాన్ని కోటయ్య కప్పగించారు అధికార్లు. పెట్రొమాక్సు లైట్ల వెలుగులో కొడుకు శవాన్ని శ్మశానానికి చేర్చి వివరాలు తన చిట్టాలో వ్రాసుకున్నాడు కోటయ్య.

"నాకు చేతులు రావటంలేదయ్యా" అంటూ కోటయ్య చేతులు పట్టుకొని బావురుమన్నాడు సుబ్బయ్య.

పెల్లుబికి వచ్చే దుఃఖాన్ని దిగమింగి సుబ్బయ్య భుజం తట్టాడు కోటయ్య. ఐదు నిముషాల్లో అంతా పూర్తయింది. తల్లిగర్భం లోంచి వచ్చిన రామారావు ధరణి గర్భంలోకి వెళ్ళిపోయాడు.


చిక్కటి చీకటి తెర లోకాన్ని దట్టంగా కప్పింది. కన్ను పొడుచుకున్నా కనిపించని కటిక చీకటి. అప్పుడే ఎవరో వచ్చి పిల్ల గోరి దగ్గర దీపం పెట్టి వెళ్ళిపోయారు. ప్రమిదలో జ్యోతి నిశ్చలంగా వెలుగుతూ క్షణభంగురమైన మానవ జీవితసత్యాన్ని లోకానికి చాటుతోంది. శ్మశానంలో ఓ పక్క దీనంగా ఏడుస్తోంది. ఎందరో అభాగ్య జీవుల కన్నీటి గాథలకు సాక్షీభూతంగా నిలిచిన గోరీలు కోటయ్యకు మౌనంగా తమ సానుభూతి వందజేసినయ్.

అతి కష్టంమీద లేచి నిలబడి చిట్టా పుస్తకాన్ని చంకలో పెట్టుకొని ఆ చీకట్లో తడుముకుంటూ భారంగా ఇంటికేసి నడవడం మొదలెట్టాడు కోటయ్య. ఇక ఈజీవితమంతా ఇలాగే తడబడుతూ గడపాలి. తప్పదు.

"నీ దగ్గరే వుంటా నాన్నా, ఇక ఎన్నాదిటి ఎక్కడికీ వెళ్ళను" అన్న మాటలు గాలిలో లీనమై కోటయ్య చెవులకు సోకినై.

అవును. తన కొడుకు ఇక తన్నాదిటి ఎక్కడికీ వెళ్ళడు. వెళ్ళలేదు. తన దగ్గరే, తనకు సమీపంలోనే వుంటాడు. కాకుంటే భూగర్భంలో ...

ఒకసారి వెనక్కితిరిగి చూసి, ఆ చీకట్లో నక్షత్రాల గుడ్డి వెలుగులో నడక సాగించాడు కోటయ్య.

R RE/ZA/8781 Tel